నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం 24
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు




# ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలు,పోలీస్ అధికారులతో సమీక్ష




-ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి .

నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె .తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలు,ఎన్నికలకు సిద్దంగా ఉండాలి. అప్రమత్తతతో పనిచేయాలి.ఆయా పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ, గ్రామసభలు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలి. ప్రజలు పోలీసుల మధ్య ఒక అవినాభావ సంబంధాన్ని మెరుగుపరుచుకోవాలి. ముందస్తు సమాచారం సేకరించాలన్నారు.ట్రబుల్ మాంగర్స్, రౌడీషటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. లైసెన్సులు కలిగిన ఆయుధాలను డిపాజిట్ చేయించాలి.క్షేత్ర స్థాయిలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, టోల్ ప్లాజాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, అక్రమ రవాణాను అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు పగలు,రాత్రి బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలి.దర్యాప్తు పూర్తి అయిన కేసుల్లో ఛార్జ్ షీట్లు ఎటువంటి ఆలస్యం లేకుండా ఫైల్ చేసి, కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేసి చట్ట వ్యతిరేక,అసాంఘీక కార్యక్రమాలను కట్టడి చేయాలన్నారు.కోర్ట్ లో స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా షీట్స్ ఉన్న నిందితులకు తగిన శిక్షపడేలా కృషి చెయ్యాలి.సైబర్ క్రైమ్స్ వలన జరిగే నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ %ు% నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో %ు% రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సిఅర్.పి . సి కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ యన్ బి డబ్ల్యు యస్, యన్ డి పి యస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.దర్యాప్తు బాగా చేసిన, ముద్దాయిలను సత్వరమే అరెస్ట్ చేసి, పెండింగులో ఉన్న కేసులను తగ్గించుటలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసినారు ఈ కార్యక్రమంలో అడిషనల్ (అడ్మిన్), (క్రైమ్స్),(ఏ అర్), లీగల్ అడ్వైజర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగరాలి ఓంకారం

కొండాపురం మేజర్ న్యూస్ :ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసే ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగిరేల కృషి చేయాలని టిడిపి మండల కన్వీనర్ ఓంకారం మంగళవారం అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు తెలుగు దేశం పార్టీ కొండాపురం కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ల పల్లి ఓంకార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమానికి వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన నాయకుడు లోకేష్ బాబు అన్నారు. ఉన్నత చదువులు చదివి తాతా, తండ్రి ఆశయాలు సాధనకు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమిస్తున్నారాన్నారు. యువతకు నిరుద్యోగ భృతి కల్పించిన యువకుడని తెలిపారు. ఉదయగిరి లో బొల్లినేని వెంకట రామారావు చేసిన అభివృద్ధే కనిపిస్తు0దని, వై.ఎస్.అర్ సిపి వచ్చాక అరాచకాలు దాడులు, దౌర్జన్యాలు కనిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర, నియోజకవర్గ, కొండాపురం మండలం అభివృద్ధి కోసం తెలుగుదేశం అధికారంలోకి తీసుకు రావాలన్నారు. అప్పుడే ఎస్సీ, ఎస్టీ, బిసి, అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం జరుగుతుంది అన్నారు. నారా చంద్రబాబు ముఖ్య మంత్రిగా, ఉదయగిరి లో బొల్లినేని వెంకట రామారావు ని ఎమ్మెల్యే గా



భారి మెజారిటీతో గెలిపించు కోవాల్సిన భాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు అధికార ప్రతినిధి యారవ కిష్టయ్య జిల్లా తెలుగు రైతు కార్యదర్శి పోలినేని రమేష్ మాజీ సొసైటీ అధ్యక్షుడు కుంకుమ మోహన్ రావు నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి నర్రా చెంచునాయుడు నర నారాయణ సర్పంచ్ బద్దిపూడి మాచర్ల ఉపసర్పంచ్ వేములపాటి మణికుమార్ వల్లూరు వెంకటేశ్వర్లు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర యువత కార్యదర్శి చెరుకూరి నవీన్ తదితరులు ఉన్నారు

# తాగునీటి బోరుఏర్పాటు చేసిన ఎం.పీ.పీ.



నాయుడుపేట (మేజర్ న్యూస్): నాయుడుపేట మండలం పూడేరు పంచాయతీలోని స్నేహపురి గిరిజన కాలనీలో మంగళవారం ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తాగునీటి బోరు వేయించారు. గత కొంతకాలంగా స్నేహపురి కాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో సమాచారం తెలుసుకున్న ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి తాగునీటి బోరు వేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల అవసరాలు తెలిసిన వెంటనే వారి సమస్యలను తీర్చగలిగే ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని కనుక రాబోయే ఎన్నికల్లో కూడా మళ్లీ మరొక్కసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించాలని అని కోరారు. ఈ కార్యక్రమంలో అరవపెరిమిడి సర్పంచ్ ఆర్ శంకరయ్య, పూడేరు మాజీ సర్పంచి భూపయ్య, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు,మురళి,కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ తొలగించి పాత పెన్షన్ విధానం అమలు చేయండి

## మాముదూరు జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు డిమాండ్

చేజర్ల మేజర్ న్యూస్ మండలంలోని మాముదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం సిపిఎస్ తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మరియు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మాముదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు దరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా అమలు చేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని కనీసం పెండింగ్ బకాయిలు కూడా ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపాధ్యాయులు దయనీయ పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని వెంటనే సిపిఎస్ విధానాన్ని సిపిఎస్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభమైంది : నెలవల



పెళ్లకూరు మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అధికార పార్టీ ఐన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు.మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం నందు నవశఖానికి నాంది పలికిన సమర్ధ యువ నాయకులు,నవతరం గళం పై గర్జించే నవ కిషోరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబు నాయుడు తనయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ బాబు 41 వ జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.నార లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు లోకేష్ బాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో సియం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఎన్నికల ముందు ప్రకటించిన హామీలు ఒక్కటీ నెరవేర్చడంలేదని తెలిపారు.రాష్ట్రములో అధికరెట్లు పెట్టి సంక్షేమ రూపంలో ప్రజలకు ఇచ్చిన నగదు ని వసూలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యాన్ని పూర్తిగా నిషేదిస్తాం అని చెప్పి ఇప్పుడు ఆ మద్యం షాపులన్ని ప్రభుత్వ మద్యం షాపు లాగ మార్చి అధిక రెట్లు పెట్టి వచ్చిన ఆదాయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని వారు అగ్రహం వ్యక్తం చేశారు. అదేవిదంగా ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రన్ని మెడలు వంచి మరి ప్రత్యేక హోదా తీసుకొస్తామని చెప్పి ప్రత్యేక హోదా రాష్ట్రనికి ఎలా రాకుండా పోతుందో అని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సియం జగన్ కి ప్రత్యేక హోదా అన్న పదం మర్చిపోయారని వారు తెలిపారు.ఇంక ఎన్నికలకు ఎంతో సమయం లేదని రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్యత మన మీద ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్, చెందేటి సుజాత, గుంటమడుగు సుగుణమ్మ, సెకమూరి చెంగమ్మ,వట్టి కుండలు శేఖర్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు,కలవకూరు సురేష్, నెలవల్లి సిద్దులు నాయుడు ,నెలబల్లి ఉదయ్ కుమార్, పుల్లూరు గురవయ్య, %ఖ౦%నాయుడు , నరేంద్ర, హరినాయుడు,చింతపూడి పరుశురాం, నెలవల ప్రసాద్ యాదవ్ , నూతల పాటి ప్రసాద్ నాయుడు, వేంపల్లి వెంకటేశ్వర్లు, తాళ్ల యుగంధర్ గౌడ్, ,వేణుంబాక రామానాయుడు, సెకమూరి కృష్ణమ నాయుడు, పసుపులేటి రవికుమార్, సెకమూరి సురేష్ నాయుడు, చెంచురామయ్య, బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి రామకృష్ణయ్య , తమ్మినేని అంకయ్య, పొన్నూరు ప్రసాద్ రాజు,మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



పెళ్లకూరు మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 41 వ జన్మదిన వేడుకలు సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సీనియర్ నాయకులు స్వర్ణముఖి ఆయకట్టు మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు నారా లోకేష్ చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి లోకేష్ బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి దేవ రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, జిల్లా తెలుగుదేశం రైతు ఉపాధ్యక్షులు కందమడి శివకుమార్, కల్లుకొలు మునేష్ శిరసనంబేదు సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య సోమపల్లి హరి బి త్రివిక్రమ్ రావు, గాలి సోము, మురళి, అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం బొమ్మరాజుచెరువు గ్రామం లోగల కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రాంగణము నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన కార్యక్రమమును పురస్కరించుకుని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ ఘనంగా వేలాది మంది యువతతో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఉదయగిరి నియోజకవర్గం వ్యాప్తంగా 3000 మంది పైచిలుకు యువత, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా కాకర్ల సురేష్ యువత సమక్షంలో భారీ కేకును కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సంక్రాంతి వేడుకలలో భాగంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలలో (క్రికెట్, వాలీబాల్, షటిల్) విజేతలకు మరియు పాల్గొన్న 150 పైగా టీములకు కాకర్ల సురేష్ గారి చేతుల మీదగా బహుతులను ప్రోత్సహకంగా ప్రధానం చేశారునారా లోకేష్ బాబుజన్మదిన వేడుకలలో భాగంగా వినూత్నంగా, మూనుపెనడూ లేని విధంగా ఉదయగిరి నియోజకవర్గ నలుమూలలల నుండి తరలి వచ్చిన యువత భాగస్వామ్యంతో హెచ్ బి డి లోకేష్ బాబు అనే విధంగా మానవహారంగా ఏర్పడి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు నారా లోకేష్ బాబుజన్మదిన కార్యక్రమములో పాల్గొన్న వారందరికీ భోజన సదుపాయాలను ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి తెలుగుదేశం కార్యకర్తలు క్రీడాకారులు ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు

## కులగణన సర్వే నూరుశాతం పూర్తిచేయాలి



**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండలంలో జరుగుతున్న కులగణన సర్వేను ఈనెల28వ తేది నాటికి నూరుశాతం పూర్తిచేసి లక్ష్యాన్ని సాధించాలని వెంగళరావునగర్, తిరుమలాపురం సచివాలయాల కులగణన ప్రత్యేకాధికారి తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఆయా సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేను పరిశీలించిసమావేశం నిర్వహించి సిబ్బందికి సూచనలందించారు. సచివాల యాల పరిధిలో ఇప్పటివరకు 40శాతంసర్వేపూర్తయిందన్నారు. బుధవారం నాటికి 70శాతం సర్వే చేయాలని సూచించారు. ఈనెల28నాటికి సర్వే పూర్తిచేయాల్సివుందన్నారు. సర్వేలో అలసత్వం విడనాడాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించాలన్నారు. అలాగే నేలటూరులో జరుగుతున్న సర్వేను ప్రత్యేకాధికారి బి.శ్రీనివాసులు పరిశీలించారు.

# రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం..

### టిడిపి నెల్లూరు పార్లమెంట్ వైద్య విభాగం అధికార ప్రతినిధి..డాక్టర్. సిరాజ్..



**సంగం.మేజర్ న్యూస్.** రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిడిపి నెల్లూరు పార్లమెంటు వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ సిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంగం మండలం అమరప నాయుడు కండ్రిక గ్రామం లో ఉన్న ల్యాంకో ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో టీడీపీ నెల్లూరు పార్లమెంట్ వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ సీరాజ్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వృద్దులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు.తమ నాయకుడు నారా లోకేష్ బాబు ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగలం పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేశాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి జాతీయ నాయకులు బీద రవిచంద్ర ఆదేశాల తో టిడిపి వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నారాయణ రావు,రామ్మూర్తి,కిషోర్, టీడీపి నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయపొలాలను సందర్శించాలి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి ప్రాంతంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేసే రైతుల పంటపొలాలను ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జు క్షేత్రస్థాయిలో సందర్శించాలని ప్రకృతివ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ డి.మాలకొండయ్య పేర్కొన్నారు. ఆయన మంగళవారం ఉదయగిరిలోని బిట్-2 రైతు భరోసా కేంద్రంలో ఉదయగిరి, వింజమూరు యూనిట్ ఇన్చార్జ్ తో సమావేశం నర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొ లాలను చూసి పారదర్శంగా వారకి నేచురల్ ఫార్మింగ్ సర్టిఫికేట్లు మంజూరుకు కృషి చేయాలన్నారు.ఆసర్టిఫికేట్స్ ఆధారంగా రైతులు పండించే ఉత్పత్తులను మంచి ధరకే మార్కెటింగ్ చేసుకునే అవకాశం వుంద న్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. జిల్లామార్కెటింగ్ జూనియర్ ప్రాజెక్టు ఎగ్జిక్యూ టివ్ కె.కోటి మాట్లాడుతూ కేటాయించిన లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిపాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నారా లోకేష్ బాబు 40 సంవత్సరాలు పూర్తి చేసుకొని 41వ సంవత్సరం లోనికి అడుగు పెడుతున్న యువనాయకుడి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు మండలంలోనిఅన్నీ గ్రామాల నుంచి టీడీపీ నాయకులు కార్యకర్తలుఏ ఎస్ పేటకు వచ్చారు ఈ సందర్భంగా అందరూకలసి బస్టాండ్ సెంటర్ నుండి దర్గా వరకు ర్యాలీగా బయలుదేరి ప్రముఖపుణ్య క్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు లోకేష్ బాబు భవిష్యత్ బాగుండాలని,ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ళు వర్ధిల్లాలని ఆ దేవుని సన్నిధిలో భగవంతుడిని దువా చేసి టెంకాయలు కొట్టి దేవుడిని ప్రార్థించారు అనంతరం ఏఎస్పేట బస్టాండ్ సెంటర్లో కేకు కట్ చేసి ఆనందోత్సాహాలతో నాయకులు కార్యకర్తలకు కేకు పంచిపెట్టారు . మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ బాబుకు మొదటగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ మొదటి సారి మంత్రి గా పని చేసిన సమయం లో ఐటీని అభివృద్ధి చేసిన నాయకుడు అని, పరిశ్రమలు ఎన్నో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత లోకేష్ కే దక్కుతుందని తెలిపారుపరిపాలనలో తాతకు తగ్గ మనవడని అభివృద్ధి చేయటం లో తండ్రికి తగ్గ తనయుడని, లోకేష్ బాబు ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులు చేపట్టాలని మంచి నాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచి పోతారని తెలియజేసారు.



ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ షేక్ ఖాజామియా,మాజీ వైస్ ఎంపీపీ దేవరాల హాజరత్తయ్య,పులిమి సుధాకర్ రెడ్డి, వాకిచర్ల వీర ప్రతాప్ ,అల్లంపాటి వెంకటకృష్ణ రెడ్డి, సి.బి.వరం, పొనుగోడు సర్పంచులు లక్ష్మి నరసయ్య, పద్మయ్య,గుంపర్లపాడు మాజీ ఎంపీటీసీ సభ్యులు ధలువాయి వెంకటేశ్వర్లు, కైపు వెంకటరమణారెడ్డి, చెవుటూరు సురేష్ బాబు,యస్దని, గంగవరపు సురేష్, కంచర్ల శ్రీధర్ నాయుడు,నజీర్, షఫీ, మాలేపాటి చక్రదర్ నాయుడు, మక్కిన శ్రీహరి, మనోహర్ నాయుడు,గొల్లప్రోలు మనోజ్, జమాల్, లాహిక్, కలాం జనసేన పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ బాషా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులుతదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లికి తిరుపతి ఎంపీ

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మంగళవారం విచ్చేశారు. ఆయనను స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. తేనిటి విందు అనంతరం ప్రస్తుత రాజకీయ అంశాల గురించి వారు ముచ్చటించుకున్నారు.గతంలో దివంగత మంత్రి గౌతమ్



రెడ్డితో తనకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇదే సంక్షేమ పాలన కొనసాగేలా అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వెంకట్రావుపల్లిలో కోలాహలంగా ఎమ్మెల్యే మేకపాటి విజయీభవయాత్ర





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లిలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయీభవయాత్ర నిర్వహించారు. భాజాభజంత్రీలు, బాణాసంచామోతలమధ్య ఆయనకు పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఆయన గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు ఆయనకు మంగళహారతిచ్చి స్వాగతం పలికారు. అత్యంత కోలాహలంగా సాగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వీధులకిరువైపులా ప్రజలను పలకరిస్తూ యోగక్షేమాలడుతూ రానున్న ఎన్నికల్లో మళ్ళీ అందరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, జనరంజకపాలనను అందరికీ గుర్తుచేశారు. జగనన్న సంక్షేమ కార్యక్రమాలు, వివిద సంస్కరణలు, సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలు తదితరాలతో ప్రజలు సంతోషంగా ఉండడంతోపాటు అన్ని ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయని సంతృప్తిగా ఉన్నారని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వాగతించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి,మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, కౌన్సిలర్ శివకోటారెడ్డి, వైసిపి యువజనవిభాగం జిల్లా ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, కొండా వెంకటేశ్వర్లు, పర్వీన్, జమీర్, రహీమ్, కలామ్, పలువురు వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌కు జన్మదినశుభాకాంక్షలు తెలిపిన "కిలారి"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీమంత్రివర్యులు, యువగళం పాదయాత్రసారధి నారా లోకేష్‌బాబుకు మంగళవారం ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్‌బాబు జన్మదినోత్సవం కావడంతో సుబ్రహ్మణ్యంనాయుడు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, నిండునూరేళ్ళుపాటు సంతోషంగా జన్మదినోత్సవాలు జరుపుకోవాలని, మరింతగా రాజకీయపురోభివృద్ధి పొంది రాష్ట్ర ప్రజలకు సేవలందించాలని, ప్రధానంగా విజయవంతంగా నిర్వహించిన యువగళం పాదయాత్రలో యువతకు, ఇతర అన్నివర్గాలకు ఇచ్చిన హామీలు అమలుచేసి అందరినీ ఆదుకోవాలని సుబ్రహ్మణ్యంనాయుడు పేర్కొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా టీడీపీ నారా లోకేష్ జన్మదిన వేడుకలు





## భారీ కేక్ కటింగ్

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని బిఎస్సార్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంతోషంతో బాణాసంచా కాల్చి తెలుగుదేశం పార్టీ జిందాబాద్ నారా లోకేష్ జిందాబాద్ అంటూ సంబరాలు నిర్వహించారు. నారా లోకేష్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టయిశ్వర్యాలతో విలశిల్లాలని, రాజకీయ పురోభివృద్ధి సాధించిన రాష్ట్ర ప్రజలకు గతంలో లాగా మరిన్ని సేవాలందించాలని, విజయవంతంగా నిర్వహించిన యువగళం పాద యాత్ర స్ఫూర్తితో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల.చంద్రారెడ్డి తెలుగుదేశం యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, , కౌన్సిలర్ గౌస్ బాషా, కేతా విజయభాస్కర్ రెడ్డి, పులిమి శైలజ రెడ్డి, సుంకర పెంచల చౌదరి, తోడేటి వెంకటయ్య, చంద్రపాటి మంగమ్మ, , ఎన్నారై మీరామొహిద్దిన్, శివారెడ్డి, బుజ్జి రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ నారాయణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్ర పార్టీ బలోపేతానికి కార్యకర్తల మనోధైర్యానికి దోహధపడిందని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని అన్నారు.

# అంగన్‌వాడీల సమ్మె విరమణ





**-విధులకు హాజరు**

**-విజయోత్సవసభ**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపట్టిన నిరవధికసమ్మె ఎట్టకేలకు 43వరోజైన మంగళవారం విరమించారు. ఓవైపు ప్రభుత్వం అంగన్‌వాడీలను భయాందోళనకు గురిచేస్తూ బెదిరిస్తున్నా తాము వెరవబోమని, కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మె విరమించబోమంటూ అంగన్‌వాడీలు తమ ఉద్యమాన్ని రోజుకొక నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ తీవ్రతరం చేయసాగారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె సోమవారానికి 42వరోజుకు చేరుకోగా రాష్ట్రస్థాయిలో ప్రభుత్వప్రతినిధులు, అంగన్‌వాడీ యూనియన్ల నాయకులు జరిపిన చర్చలు సఫలం కావడంతో సోమవారం అర్ధరాత్రి సమ్మె విరమిస్తున్నామని యూనియన్ రాష్ట్ర నాయకులు ప్రకటించడంతో ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ఉద్యమానికి తెరదించి విధులకు హాజరయ్యారు. వారు42రోజులుగా ఆదివారాలు, సంక్రాంతి పండుగలు సైతం పట్టించుకొనకుండా సమ్మె కొనసాగించి శిబిరంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం తెల్సిందే. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ప్రతిరోజూ ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించడం, రోజుకొక తరహాలో వినూత్నంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం, అటు ప్రభుత్వపరంగా సచివాలయాల సిబ్బంది, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం, ఉద్యోగాలను ఊడబెరుకుతామని హెచ్చరికలు చేయడంతోపాటు ఆమేరకు ఉత్తర్వులు సిద్ధంచేసి పంపిణీచేయసాగడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం తెల్సిందే. కానీ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు ఏమాత్రం జంకకుండా సమ్మెను 42రోజులు కొనసాగించగా ఆత్మకూరులో కూడా అంగన్‌వాడీవర్కర్స్‌అండ్‌హెల్పర్స్‌యూనియన్ ప్రాజెక్టుకమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో 42 రోజులపాటు నిరవధిక సమ్మెచేయడం, వారికి సిఐటియుతోపాటు మాతృసంస్థ సిపిఎం బసటగా నిలవడం, జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపి పార్టీలు వివిద ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు మద్ధతివ్వడం తెల్సిందే.అయితే రాష్ట్ర మంత్రి బొత్సా సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలు రాష్ట్ర అంగన్‌వాడీల యూనియన్ల నాయకులతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్ కార్యకర్తలకు 2లక్షలు, సహాయకులకు 60వేలు ఇచ్చేలా నిర్ణయించడం, ఉద్యోగవిరమణ వయోపరిమితి 62సంవత్సరాలకు పెంచడం, వేతనాలను రానున్న జూన్‌లో పెంచేలా రాతపూర్వక సమ్మతి ఇవ్వడం తదితరాలను అంగీకరించడంతో సమ్మెను విరమించారు. మంగళవారం విదుల్లో జాయిన్‌అయిన అంగన్‌వాడీలు సాయంత్రం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈసమ్మె నిర్వహణబాధ్యత నిర్వహించిన సిఐటియు నాయకులు, బాసటగా నిలిచిన సిపిఎం నాయకులు, మద్ధతిచ్చిన తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్, భీమా, ఆర్టీసీ,విద్యుత్ ఉద్యోగుల సంఘ నాయకులు, వివిద ప్రజాసంఘాల నాయకులు, ప్రజానాట్యమండలి నాయకులు, రిటైర్ట్ ఉద్యోగులసంఘ నాయకులు, మీడియా ప్రతినిధులకు రాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు సహకారమందించిన ఐసిడిఎస్ అధికారులు,సిబ్బందికి కూడా ఆమె ధన్యవాదాలు తెలిపారు. మొక్కవోని దీక్షతో సమైక్యతతో సంఘటితంగా ఉద్యమంలో నిలిచిన తమ యూనియన్ ప్రాజెక్టుకమిటీ, సెక్టారు లీడర్లకు, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం, చేజర్ల మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు రాధ ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,ప్రజానాట్యమండలి నాయకులు కె.డేవిడ్‌రాజు, జి.శివప్రసాద్, కొండమూరు హజరత్తయ్య, లక్ష్మీపతి, హెచ్.హరికృష్ణ, మోహన్‌రావు, ఎం.గంగాధరం, ఖాదర్‌బాషా, గుల్జార్‌బేగమ్, త్యాగరాజు, మహ్మదాలీ, నాగేంద్ర, టి.రమేష్, ప్రభాకర్‌రెడ్డి, షేక్ సంధాని, గద్దర్‌బాబు, ఆళ్ళ హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు కె.అజయ్‌కుమార్, షేక్ రెహనాబేగమ్, సుజాతమ్మ, శేషమ్మ, ఆత్మకూరు ప్రాజెక్టుకమిటీ, సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు ప్రతిరూపం లోకేష్ బాబు

### తేదేపా మండల అధ్యక్షులు

### విజయ్ కుమార్ నాయుడు

### ఓజిలి లో ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు



**తిరుపతి జిల్లా ఓజీలి సూర్య మేజన్ న్యూస్** ప్రజాసేవకు ప్రతిరూపం నారా లోకేష్ బాబు అని ఓజిలి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు అన్నారు. "మంగళవారం నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలు ఓజిలి మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో లి"మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు లి"ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా" తేదేపా యువ నాయకులులి' చింతల సతీష్ చంద్ర," ప్రకాష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం బారీ కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నారా లోకేష్ బాబు ఐటీ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు మన రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొచ్చారని వాటిలో నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించారని, ఇప్పుడున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం పై కక్ష సాధింపులు చేపడుతుందని వాటిని త్వరలో ప్రజలు తిప్పికొడతారని హితవు పలికారు. తెలుగుదేశం నాయకుల పై కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు అవాంతరాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో లోకేష్ బాబువేల కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేశారు అని వారు తెలిపారు. నేటితరం రాజకీయాలలో అత్యంత నిబద్ధత జవాబుదారితనం గల నాయకుడు లోకేష్ మాత్రమేనని వారు అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను సమస్యలను సావధానంగా విని చూసిన లోకేష్ ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి నవ్యాంధ్రగా మార్చడంలో కీలక పాత్ర పోషించబోతున్నారు" అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో" ఉపాధ్యక్షులు 'దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా సీనియర్ నాయకులు ప్రకాష్ నాయుడు,ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ అల్లా బక్ష ,కార్తీక్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, పురుషోత్తం రాజు , మల్లికార్జున రాజు,కోటి, నాగయ్య, కస్తూరయ్య, పుల్లయ్య, తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు."

### శ్రీ ఉదయవర్ల దేవస్థానంలో

### స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం నాడు శ్రీ ఉదయవర్ల దేవస్థానంలో సాయంత్రం శ్రీ స్వామి అమ్మ వార్లకు మంగళ వాయిద్యాలతో ఘనంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షములు పొందారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి కార్య నిర్వహణ అధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సాధించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు.

### మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** సామాజిక న్యాయం సాధించే సత్తా ఉన్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని, సామాజిక సాధికార యాత్ర చేసే అర్హత వైసిపికి లేదని మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలోని గడియారం సెంటర్ వద్ద నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు,నాయకులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి దారా దత్తం చేశారని ఆరోపించారు.కేవలం నలుగురు రెడ్లు రాష్ట్ర పాలన సాగించేలా జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించారని నెలవల విమర్శించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర యువతకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన వారికి 2 లక్షల రూపాయలు బీమా సౌకర్యం కల్పించారని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుధీర్ఘ యువగళం పాదయాత్ర చేసి పేదల కష్టాలు తెలుసుకున్న నారా లోకేష్ వ్యక్తి కాదు యువశక్తి అన్నారు. పేదల కష్టాలు తీర్చి,వారికి న్యాయం చేయడం కోసం సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టిన నారా లోకేష్ రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం



కృషి చేస్తున్నారని తెలిపారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. మాజీ ఏఎంఎస్ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్ర, వెంకటగిరి లో జరిగిన రా కదలిరా చంద్రబాబు కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రజలకు, టిడిపి నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కందల కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పెసల కిషోర్ బాబు,గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్, శ్రీపతి బాబు,పసల గంగా ప్రసాద్,గుంటూరు లక్ష్మయ్య,మైలారి రాజశేఖర్, నాన బాల సుబ్బారావు,బిరదవాడ నారాయణ,మల్లామ్ రవి కుమార్, మొండెం బాబు, పలువురు తెలుగు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించడానికే జగనన్న సురక్ష.

**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వైసిపి నాయుడుపేట రూరల్ యువజన అధ్యక్షులు నాగిరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి,లు అన్నారు.మంగళవారం జువ్వలపాలెం సచివాలయం వద్ద జరిగిన 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో పేదలకు మెరుగైన వైద్యం



అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని తిరుపతి నెల్లూరు నగరాలకు తరలించి ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం పలువురికి కళ్లద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ అట్ల కృష్ణారావు,డాక్టర్లు సుకన్య,వికాస్,శంకరయ్య, సుమన్,సాయిలీల పాల్గొన్నారు.

## నరుకూరు మార్కెట్ యార్డ్ ను సందర్శించిన నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నరుకూరు మార్కెట్ యార్డ్ నందు 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మించుటకు 2018 సంవత్సరంలో టెండర్లు పిలిచి మూడు కోట్ల నిర్మాణ వ్యయం అంచనాలకు కాంట్రాక్ట్ అప్పగించినప్పటికీ నిర్మాణ పనులుకాక అసంపూర్తిగా ఆగిపోయి. దింతో గోదాము నిరుపయోగంగా మిగిలిపోయింది. ఏయంసీ చైర్మన్ గా పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత నరుకూరు మార్కెట్ యార్డ్ ను సందర్శించినప్పుడు మధ్యలోనే ఆగిపోయిన గోదాము నిర్మాణాన్ని గమనించి నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కొండ్రెడ్డి రంగారెడ్డిల దృష్టికి తీసుకుని వెళ్లారు. వారి చొరవతో నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు మంగళవారం మరొకసారి నెల్లూరు ఏఎంసీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి నెల్లూరు జిల్లా మార్కెట్ డీఈ నారాయణ సెక్రెటరీ ఉమాపతి రెడ్డిల తో కలసి నరకూరు మార్కెట్ యార్డ్ ను సందర్శించి గోదాము పనులు జరుగుతున్న తీరుతెన్నులను



పరిశీలించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులు చేసి ఈ నెలాఖరుకల్లా ఏఎంసీకి అప్పగించవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్మితమవుతున్న గోదాము ఉపయోగంలోకి వస్తే రైతులకు, వ్యాపారస్తులకు ఎంతో మేలు చేకూర్చడం తోపాటు ఏఎంసీకి ఆదాయం తీసుకువస్తుందని తెలిపారు.

## ఘనంగా నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలలో. ఎస్. విజయ భాస్కర్ రెడ్డి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40 ఒకటవ జన్మదిన సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ లో తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల రాజేంద్ర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి . నాయుడుపేట మండలం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పేషెంట్లకు సుమారు 100 కి బ్రెడ్డు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి లిమొండెం బాబు తిరుపతి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లిచెంబెడ్డి సుజాతమ్మ తిరుపతి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లిసుగుణమ్మ. తిరుపతి జిల్లా కార్యదర్శి శివ గారు విన్నమాల పంచాయితీ నాయకులు ముత్యాలయ్య . ఎమ్మెస్సార్ కాలనీ నాయకుడు మావుదూరు అయ్యప్ప . పట్టణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తల దినేష్



. చంద్రబాబు నాయుడు కాలనీ నాయకుడు పవన్ కుమార్ . మిగిలాం చెంగయ్య . నాయుడుపేట మండలం యువ నాయకులు దారా పరుశురామ్ . యువ నాయకుడు కంటేపల్లి వినోద్ . గుండాల నరసింహులు . పవన్ . బన్నీ . అశోక్ . శీను .అనిల్ . శ్రీహరి . మురళి . శశి . అశోక్ . తదితరులు పాల్గొని నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 27న

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీ ఉదయం నిర్వహింపబడుతుందని ఎంపీడీవో రాజేష్ బాబు తెలిపారు ఈ సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల పై సమీక్షించడం జరుగుతుందన్నారు అదేవిధంగా అధ్యక్షుని అనుమతితో ఇతర పనులపై చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు కావున కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## నేడు ఎంఆర్ ఆర్ డిగ్రీకళాశాల్లో జాతీయస్థాయి సెమినార్

**ఉదయగిరిమేజర్ న్యూస్.** పట్టణంలోని మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో బుధవారం జంతుశాస్త్ర విభాగంలో జాతీయ స్థాయి సెమినార్ కార్యక్రమం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బులక్ష్మమ్మ, సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ఎస్.నాగేంద్రప్రసాద్ లు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.బయో టెక్నాలజీ ఇన్వైల్త్యేర్ మరియు అగ్రికల్చర్, ఇన్సైట్స్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశం పై ఒక్కరోజు సెమినార్ జరుగుతుందన్నారు. ఈసదస్సులో హైదరాబాద్ కు చెందిన విశ్రాంత ఆచార్యులు డాక్టర్. క్రిష్ణకుమార్, విక్రమ సింహ పు రి యూనివర్శిటి బయోటెక్నాలజీ విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సాయినాద్, మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల ఆచార్యులు డాక్టర్ గోపినాథ్, డాక్టర్ అనిల్ కుమార్ విధ ద కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొంటారన్నారు.సెమినార్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు..

## 27న మండలసర్వసభ్య సమావేశం

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిర మండల సర్వసభ్య సమావేశం ఈనెల27న స్థానిక శ్రీశక్తిభవనంలో జరుగుతుందని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపి పి మూలే పద్మజా అధ్యక్షతన జరిగే ఈసమావేశంలో మండలస్థాయి అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ,కో-ఆప్షన్ సభ్యులు తదితరులు హాజరు కావాలన్నారు.మండలంలో జరుగు తున్న అభివృద్ధి పనులు,సమస్యలపై చర్చిస్తారన్నారు.

## బిసిఎ, బి బి ఏ కోర్సులను ఏ ఐ సిటిఈ పరిధి లోకి తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం - అన్ ఎయిడెడ్, డిగ్రీ పి. జి కళాశాలల అసోసియేషన్.



**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరు కాకుటూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వద్ద అన్ ఎయిడెడ్, డిగ్రీ మరియు పి. జి కళాశాలల అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ,బిసిఎ, బి బి ఏ కోర్సుల నిర్వహణ విషయంలో ఏ ఐ సిటిఈ తీసుకొచ్చిన నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ అసోసియేషన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి కి వారు మెమరాండం అందజేశారు. ఏ ఐ సిటిఈ తీసుకొచ్చిన నూతన నిబంధనలు రద్దు చేసేలా ప్రతిపాదనలు పంపాలని కోరారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిసిఎ, బి బి ఏ కోర్సుల నిర్వహణ విషయంలో ఏ ఐ సిటిఈ తీసుకువచ్చిన నూతన నిబంధనలతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. బిసిఎ, బి బి ఏ అడ్మిషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఐ సిటిఈ నూతన నిబంధనలను తీసుకురావడం సరికాదు. ఏ ఐ సిటిఈ ఇచ్చిన నూతన నిబంధనల ప్రకారం ప్రైవేటు డిగ్రీ కళాశాలకు 30 సంవత్సరాల లీజు అగ్రిమెంటు, 20 వేల స్క్వేర్ ఫీట్ బిల్డింగ్ ఉండాలనడం సరికాదు. ఏ ఐ సిటిఈ నూతన నిబంధనలతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మనుగడ సాగించలేవని ఆవేదన వ్యక్తం చేశారు.

బిసిఎ, బి బి ఏ అడ్మిషన్ల విషయంలో ఏ ఐ సిటిఈ తీసుకువచ్చిన నూతన మార్గదర్శకాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, విద్యాశాఖ మంత్రి ని, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ని కలిసి,ఏ ఐ సిటిఈ నిబంధనలు రద్దు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నాం.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ చౌదరి , సెక్రెటరీ మనోహర్ రెడ్డి ,సభ్యులు , వెంకటరెడ్డి,శివ సాకేత్ , వివిధ కళాశాలల కరెస్పాండెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రానికి యువనేత లోకేష్ ఎంతో అవసరం...





**రాష్ట్రానికి యువనేత లోకేష్ ఎంతో అవసరం...**

**పంచాయతీలను అభివృద్ధి చేసింది లోకేషే**

**2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం**

**ప్రజలకి సుపరిపాలన అందిస్తారు**

**మాజీ మంత్రి పొంగూరు నారాయణ**

**టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు**

**నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు**

**భారీ కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు**

**దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు పంపిణీ**

**నెల్లూరు,మేజర్న్యూస్:**నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నేత నారా లోకేష్ పుట్టిన రోజు... టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా... మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, పొంగూరు నారాయణ, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు విచ్చేశారు. ఈ సందర్భంగా...వారు భారీ కేక్ కట్ చేసి...హ్యాపీ బర్త్ డే...లోకేష్ అన్న అంటూ శుభాకాంక్షలు తెలియజేసి అందరికి పంచి పెట్టారు. పెద్ద సంఖ్యలో... తెలుగు తమ్ముళ్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లోకేష్ అభిమానులు పాల్గొనడంతో... టీడీపీ కార్యాలయం కోలాహాలంగా మారింది. జై లోకేష్...జై జై లోకేష్ అంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం... పలువురు దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ముందుగా యువకుడు లోకేష్ బాబుకి బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం నుంచి యువగళం పాదయాత్రని లోకేష్ ప్రారంభించి.. విశాఖపట్నం వరకు అనేక గ్రామాలు తిరిగి...ప్రజల సమస్యల్ని పూర్తి స్థాయిలో అవగాహన చేసుకున్నారని తెలిపారు. యువగళంతో...యువతకి..నిరుపేదలకి ఏం చేయాలన్న దానిపై పూర్థి స్థాయిలో తెలుసుకున్నారన్నారు. పాదయాత్రలు చాలా మంది చేశారని...ఇంత లాంగ్ పాదయాత్రని చేసిన నాయకుడు లోకేష్ అని కొనియాడారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో నిధులు పెద్ద ఎత్తున తీసుకువచ్చి... పంచాయతీలను ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక అసలు పంచాయతీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటాయని... స్టేట్ కింద...లోకల్ బాడీస్ ఉంటాయన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ వాళ్లు.. రైల్వే, విమానాలు...ఢిఫెన్స్ లాంటివి చేస్తారని...అదే రాష్ట్ర ప్రభుత్వం వాళ్లు ఎడ్యుకేషన్, హెల్త్, ఇరిగేషన్ లాంటివి చేస్తారన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వం కింద ఉండే... మున్సిపాలిటీలో చైర్ పర్సన్, కౌన్సిలర్లు ఉంటారని, అదే విధంగా పంచాయతీలలో సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ఉంటారన్నారు. వాళ్లకి నిధులు ఇస్తే...అభివృద్ధి జరుగుతాయన్నారు. కానీ ఈ ప్రభుత్వం అలాంటి ఏమీ చేయలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేసిందన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని... ఖచ్చితంగా... రాష్ట్ర ప్రజలందరికి...మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకుడు లోకేష్ బాబులు సుపరిపాలన అందిస్తారన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి మాట్లాడుతూ... తమ యువ నాయకుడు లోకేష్ బాబు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని...ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన తాతకి తగ్గ మనువడిగా...తండ్రికి తగ్గ తనయుడుగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అజీజ్ మాట్లాడుతూ...తమ యువకుడు నారా లోకేష్ బాబు పుట్టిన రోజుని...రాష్ట్ర మంతా.. తెలుగు దేశం కుటుంబ సభ్యులందరూ ఓ పండుగలాగా చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర ఈ రాష్ట్ర రాజకీయాలనే మార్చేశాయన్నారు. యువతలో ఉత్సాహాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు, లోకేష్ లు ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను పూర్తి స్థాయిలో తీసుకుంటారన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ... యువగళం పాదయాత్రపై అధికారం పక్షం ఎన్నో విమర్శలు చేసిందన్నారు. కానీ...వాటన్నింటిని తిప్పికొట్టి...యువగళాన్ని దిగ్విజయం పూర్తి చేసి...వాళ్లందరూ ముక్కున వేలేసుకునే విధంగా చేసిన ఏకైక యువకుడు లోకేష్ బాబు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో... టీడీపీకి... మంచి ఊపు వచ్చిందన్నారు. అందరి కార్యకర్తల కష్టంతో... చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. అదే విధంగా నెల్లూరులో నారాయణ 50వేలకు పైగా భారీ మెజారిటీతో విజయం తధ్యమన్నారు. టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ...యువనేత లోకేష్బాబు పుట్టిన రోజుని తెలుగు తమ్ముళ్లందరూ...పండుగలా చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువతకు స్ఫూర్తి లోకేష్ అని అన్నారు. ఈ రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన జరుగుతోందని...దాని నుంచి ప్రజల్ని కాపాడేందుకు, రక్షించేందుకు...యువ నాయకుడు లోకేష్ బాబు..మహా సంకల్పంతో యువగళం పాదయాత్రకి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ పాదయాత్రలో...ప్రజల కష్టాలు తెలుసుకుంటూ... వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యల్ని పరిష్కరించారని గుర్తు చేశారు. ఈ రాష్ట్రానికి యువ నాయకత్వం ఎంతో అవసరమని నిరూపించుకున్న వ్యక్తి లోకేష్ అని కొనియాడారు. తాత, తండ్రులు ముఖ్యమంత్రి అయినా...బాలకృష్ణ నటుడు అయినా...ఇవన్నీ పట్టించుకోకుండా...సాధారణ వ్యక్తిలా ప్రజల్లోకి వెళ్లడం లోకేష్ కే సాధ్యమన్నారు. అనంతరం...మామిడాల మధు, ఆనం రంగమయూరిరెడ్డిలు ప్రసంగించారు.

# వాకాడులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు లో మంగళవారం టీడీపీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు 41వ పుట్టినరోజు వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ వాకాడు మండల అధ్యక్షులు డి మధురెడ్డి నారా లోకేష్ బాబు బర్త్ డే కేక్ కోసి టీడీపీ నాయకులు,కార్యకర్తలకు తినిపించారు.ఈ కార్యక్రమం లో వాకాడు మండలం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బత్తిన ప్రమీల,టీడీపీ నాయకులు తుమ్మల మోహన్ నాయుడు,దోసకాయల క్రిష్ణ మూర్తి,రమణయ్య, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, మన్నేపల్లి గోపాల్ నాయుడు,నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, అయోధ్య రామయ్య శెట్టి,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా సహకరించండి. సీఐ రాజేష్ .



**కావలి మేజన్ న్యూస్:** కావలి పట్టణంలో రోజురోజుకీ పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ప్రతి నిత్యం ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు మరియు తోపుడు బండ్లు వ్యాపారస్తులు మరి ఇతర వ్యాపారస్తులు ట్రాఫిక్ కి అంతరాయం లేకుండా, ఎవరికి ఇబ్బందులు లేకుండా సహకరించాలని కావలి వన్ టౌన్ సిఐ రాజేష్ మంగళవారం సాయంకాలం వ్యాపారస్తులతో మాట్లాడారు, అనంతరం అక్కడ రోడ్డు మార్జిన్ కి ముందుకు వచ్చిన కొన్ని షాపులను అక్కడి నుంచి కావలి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాబురావు సహకారంతో తొలగించడం జరిగింది. అంతేకాకుండా ఆస్తులు ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ,అలాగే రోడ్డు మార్జిన్ నిర్ణయించిన ప్రదేశాన్ని దాటి ముందుకు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ జమాల్ ఏఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.ద

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన టూ టౌన్ సిఐ శ్రీనివాసరావు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంకాలం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్సు మరియు ఆటోకు సంబంధిత పత్రాలు అన్ని సరిగా ఉండాలని అటులేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, యూనిఫామ్ కలిగి ఉండాలని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. అలాగే తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, వారి డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేందుకు సిఫారసు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి టూ టౌన్ సిఐ ఏఎస్ఐ జానకిరామ్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## వేముగుంటపాలెంలో "వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర".



**నాయుడుపేట,( మేజర్ న్యూస్):** నాయుడుపేట మండలంలోని వేముగుంట పాలెంలో మంగళవారం సర్పంచ్ జలదంకి హరిష్మ ఆద్వర్యం లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సంకల్పంతో, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ప్రజలకు అందుతున్న పథకాలను వివరించారు. అనంతరం నాయకులు జలదంకి విజయ బాబురెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి లు గ్రామస్థులకు అయుష్మాన్ భారత్ కార్డులు అందజేశారు,డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు వాడటంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రవల్లిక, సచివాలయం సిబ్బంది కోదండరామ్ ,లోకేష్, ప్రియాంక , రామ్ కుమార్, ఆదినారాయణ, హెల్త్ ప్రొవైడర్ అపర్ణ , వాలంటీర్ లు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.





**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మాజీ పంచాయతీరాజ్, ఐటీ శాఖామాత్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.టిడిపి కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. హ్యాపీ బర్తడే టూ నారా లోకేష్ అన్న అంటూ పార్టీ కార్యాలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ సుబ్బానాయుడు మాట్లాడుతూ, యంగ్ లీడర్ నారా లోకేష్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వచ్చే ఏడాది టిడిపి అధికారంలో నారా లోకేష్ ని మంత్రి పదవిలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని, రాబోయేది తెలుగుదేశం పార్టీయే అంటూ పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్ని నింపారు.అనంతరం మాలేపాటితో పాటు కావలి ఏరియా వైద్యశాలకుపార్టీ శ్రేణులు చేరుకొని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని అత్యధిక సంఖ్యలో కార్యక్రమాలకు హాజరైన కావలి పట్టణ మరియు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరికీ పేరుపేరునా మాలేపాటి ధన్యవాదాలు తెలియజేశారు

# ఆర్థిక బకాయిల కోసం పోరాటం చేస్తున్న బిటిఏ.



**కావలి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉపాధ్యాయులకు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ దశలో వారీగా పోరాటానికి శ్రీకారం చుట్టింది, అందులో భాగంగా మంగళవారం కొండాపురం మండల స్థాయిలో ఎంఈఓ, డిప్యూటీ తాసిల్దార్ కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా బుధవారం డివిజన్ స్థాయిలో నిరసన కార్యక్రమం ఉంటుందని బిటిఏ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం వారిని తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో జనవరి 28వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 5వ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా నల్ల రిబ్బలు ధరించి విధులకు హాజరవుతరాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి మాల్యాద్రి ప్రధాన కార్యదర్శి బి మధు గౌరవాధ్యక్షులు నరసయ్య మండల కోశాధికారి మనోహర్ కార్యదర్శి బి శ్రీనివాసులు మండల ఉపాధ్యక్షులు కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విజయీభవ యాత్రను జయప్రదం చేయండి



## పార్టీ శ్రేణులకు ఎంపీపీ తుమాటి పిలుపు

**చేజర్ల, మేజర్ న్యూస్:** చేజర్ల మండలంలో బుధవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేపట్టిన విజయీభవ యాత్రలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో చేజర్ల జడ్పిటిసి పీర్ల పార్థసారథి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తొలుత మధ్యాహ్నం మూడు గంటలకు ఎమ్మెల్యే మండల కేంద్రమైన చేజర్లలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఐదు గంటలకు కోటి తీర్థం గ్రామంలో కోటి 80 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించి, వైయస్సార్ విలేజ్ పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి విగ్రహావిష్కరణలో పాల్గొంటారని తర్వాత విజయీభవ యాత్ర చేపడతారని విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ ల ఆధ్వర్యంలో లోకేష్ బాబు పుట్టినరోజు కేకు కట్ చేసి నాయకులు అభిమానంగా తినిపించుకున్నారు ఈ సందర్భంగా నారా లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ గొంగటి మాట్లాడుతూ నారా లోకేష్ 3000 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసి అడుగడుగున ప్రజల నీరాజనాలను అందుకుని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారని ఆయన అన్నారు అంతేకాకుండా యువతకు దిశా దశ తెలియజేస్తూ మార్గదర్శకంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీకి నాయకత్వలేని లేకుండా సమర్థవంతంగా తనదైనటువంటి శైలిలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ముందు సాగిస్తున్నాడన్నారు యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయనను ఆదర్శంగా తీసుకొని పార్టీ పూర్వ వైభవానికి కృషి చేసే విధంగా చేస్తున్నారన్నారు ఆయన జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం మాకు అందరికీ శుభ పరిణామం ఆయన అన్నారు బొల్లినేని వెంకట రామారావు తానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా తెలుగుదేశం నాయకులందరూ కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలన్నారు అప్పుడే ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథం వైపు పరుగులు పెడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి జి సుదర్శన్ రెడ్డి ఎం శ్రీనివాసులు నాయుడు తిరుపతి ఆచారి షేక్ ఖాజావలి షేక్ బాదల్లా ఎరుకల నాయుడు వై శ్రీనివాసులు పి మాల్యాద్రి చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాద్ కే ఎస్ నాయుడు గురజాల వాసు నాయుడు కొండపల్లి వెంకటేశ్వర నాయుడు దంతులూరి వెంకటేశ్వరరావు రామ్మోహన్ పి అంకయ్య ఇతర తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం




**- వైయస్సార్ ఆసరా 4వ విడత నగదు జమ**

**- సంపూర్ణంగా నెరవేరిన ముఖ్యమంత్రి హామీ**

**- జిల్లాలో నాలుగు విడతల్లో**

**అక్క చెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్లు**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధులను పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్ గా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నగర మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్ డి ఎ, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, పొదుపు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగవ విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. ఎవరి ప్రమేయం లేకుండా, ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నేరుగా మహిళల ఖాతాల్లోనే ఈ నగదును జమ చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఒక పథకానికి నిధులు కేటాయించడం గతంలో ఎన్నడూ లేదన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని, మహిళలు బాగుంటే ఆ కుటుంబాలు కూడా ఆనందంగా ఉంటాయని భావించి అనేక సంక్షేమ పథకాలను మహిళ పేరుతో అమలు చేస్తున్నట్లు చెప్పారు. రిలయన్స్, అమూల్ వంటి అనేక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని మహిళలను భాగస్వామ్యం చేస్తూ ఆర్థిక పురోగమనానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విభిన్న తరహా జీవనోపాధులు ఎంచుకుని ఆర్థిక సుస్థిరత సాధించాలన్నారు.

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగనన్న**

**- శ్రీదేవి, శ్రీ దుర్గా గ్రూపు, నెల్లూరు**

– మొత్తం రుణమాఫీ చేస్తానంటే నమ్మబుద్ధి కాలేదు. కానీ చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతల్లో మా గ్రూపు కు సంబంధించిన రుణాన్ని పూర్తిగా చెల్లించారు. ఒక్కొక్క సభ్యురాలికి రూ. 65,200 రుణమాఫీ డబ్బులు పడ్డాయి. సంక్షేమ పథకాలతో మా కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయి. మహిళలకు అండగా ఉంటూ అన్ని హామీలు నెరవేర్చిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.

**మళ్లీ మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి**

**- బి పద్మ, సమాఖ్య అధ్యక్షురాలు, నెల్లూరు**

– మా తొమ్మిది గ్రూపులకు సంబంధించి ఒక్కొక్క గ్రూపుకు వైయస్సార్ ఆసరా కింద రూ. 1.68 లక్షలు జమ అయ్యాయి. ఇంత పెద్దమొత్తం జమ కావడం ఊహించలేదు. పేదలకు, మహిళలకు ఏం కావాలో అన్ని జగనన్న చేస్తున్నాడు. స్కూళ్లు బాగు చేయడంతో విద్యార్థులు బాగా చదువుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉంటున్నారు. అందరికీ మంచి చేస్తున్న మళ్లీ మళ్లీ జగనన్న సీఎంగా ఉండాలని కోరుకుంటున్నాను.

**స్వసక్తితో జీవిస్తున్నారు**

**- బి సుమతి, బుజబుజ నెల్లూరు**

– జగనన్న ప్రవేశపెట్టిన వైయస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ, అమ్మ ఒడి వంటి అనేక పథకాలతో మహిళలు స్వశక్తితో జీవిస్తున్నారు. నేను వైయస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా అందిన డబ్బులు వెచ్చించి కిరాణా షాపు పెట్టుకొని జీవిస్తున్నాను. నాకు వైయస్సార్ ఆసరా ద్వారా 52,200 డబ్బులు వచ్చాయి. అప్పులు చేయకుండా వ్యాపారం చేసుకుంటూ సంతోషంగా ఉన్నాను.

## 28 న చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం

## అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం



**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు పార్లమెంట్ టిడిపి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, జోన్ 4 ఇంఛార్జి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 28 న రా కదలిరా కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కోవూరుకు రానున్నారని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇన్చార్జిలకు సూచించారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు నియామకాల పై, ఓటర్ వెరిఫికేషన్ పై ఇంఛార్జి లకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కావలి, కోవూరు నియోజకవర్గ ఇంఛార్జి లు మాలేపాటి సుబ్బానాయుడు, పోలం రెడ్డి దినేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు తాళ్లపాక రమేష్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు బీదాటి రాధాకృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బొమ్మి సురేంద్ర యాదవ్, ఆత్మకూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల పరిశీలకులు బుల్లెట్ రమణ, రాచమల్లు శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ ఆప్కాప్ చైర్మన్ కొండూరు పాల్సెట్టి, ఎమ్మెల్సి కాండిడేట్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, దావా పెంచల్ రావు, పమిడి రవికుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రాజా నాయుడు, బొబ్బూరి వెంగళరావు, టీడీపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరి టికెట్టు నాకే..!



**- చంద్రబాబుపై నాకు నమ్మకం ఉంది**

**- చెప్పకనే చెప్పిన.. ఆనం**

**వెంకటగిరి ,మేజర్ న్యూస్** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో మూడు ముక్కలాట నడుస్తోంది. ఇక్కడి నుండి పోటీ చేసేందుకు నాయకులు పోటీ పడుతున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ,, డాక్టర్ మస్తాన్ యాదవులు టికెట్టు కోసం ఎవరు దారిలో వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి వారు బహిరంగంగా టిక్కెట్టు నాకేనంటూ ధీమాగా చెబుతున్నారు. దీంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. నిన్న మొన్నటి వరకు ఆనం ఆత్మకూరు నుండి పోటీ చేస్తున్నట్లు ప్రచారం సాగింది. అయితే ఇటీవల వెంకటగిరి పర్యటనకు వచ్చిన టిడిపి అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు రామ నారాయణ రెడ్డిని పొగడ్తలతో ముంచేత్తారు. కాగా టికెట్టు ఎవరికనేది స్పష్టం చేయనప్పటికీ ఆనంకు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనిపై అలిగిన కురుగొండ్ల, మస్తాన్ యాదవులు తమ ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

**– వెంకటగిరి టికెట్ నాకే..!**

ప్రస్తుత వెంకటగిరి ఎమ్మెల్యే ని నేను. ఈ విషయంలో ఎవరికి అనుమానాలు అవసరం లేదు.. వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేగా తనకు ప్రాధాన్యత ఉంటుంది. మా అధినాయకుడు చంద్రబాబుపై నాకు నమ్మకం ఉంది. ఆయన ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటాను. అంటూ ఆనం మరో మారు చెప్పకనే చెప్పారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటన అనంతరం ఆయన వెంకటగిరి నియోజకవర్గంలో పర్యటించడం చర్చనీయాంశంగా మారింది. ఇకపై కూడా నియోజకవర్గం విస్తృతంగా పర్యటించి, నాయకులకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేందుకు ఆనం వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొందరు నాయకులు ఆనంతో టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డివ్యతిరేక వర్గాన్ని కూడ కదుతున్నట్లు కూడా విశ్వసనీయ సమాచారం. మొత్తం మీద వెంకటగిరి వ్యవహారం ఎటువైపు దారి తీస్తుందో అన్న ఆసక్తి టిడిపి నేతల్లో నెలకొంది.

